ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, ఏప్రిల్ 20, 2026 | పేజీలు: 6





- భానుడి భగభగ..జనం విలవిల..- పెరిగిన ఉష్ణోగ్రతలు
- ఎండల వేడిమితో చిరు వ్యాపారుల బేజార్



**ఆర్మూర్: ప్రజా జ్యోతి ఏప్రిల్ 19 :**

వేసవి కాలంలో భానుడు తన ప్రతాపాన్ని చూపి స్తున్నాడు. భానుడి భగభగ.. జనం విలవిల అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ అమాంతం పెరిగిపోతున్నాయి. ఉదయం పది గంటలు దాటితే బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతు న్నారు. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. ఓ పక్క మండుతున్న ఎండలు మరోపక్క వ్యాపారం లేక చెరువు వ్యాపారులు బేజారవుతున్నారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండ టంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం తో పాటు స్థానిక యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రధాన కూడ ళ్లు, బస్టాండ్ల వద్ద స్వచ్ఛమైన వద్ద స్వచ్ఛమైన తాగునీరు, మజ్జిగ అందించేలా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

## - బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



## సిరికొండలో అకాల వర్షం- వడగండ్ల వాన

# రైతుల కన్నీరు

**సిరికొండ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 19:**

సిరికొండ మండలంలో సిరికొండ, న్యావనంది, తాటిపల్లి ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వడగళ్ల వర్షం కురిసింది వర్షానికి ధాన్యం ఆరబెట్టుకున్న రైతుల ధాన్యం తడిచిపోయింది వర్షం తాకిడికి కొంతమేర ధాన్యం కొట్టుకపోయింది అంతేకాకుండా



# మండుతున్న ఎండలు

మోర్తాడ్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి )ఊహించని స్థాయిలో ఎండలు మండిపోతుండడంతో ఉదయం వేళ్లలో గ్రామాల్లోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. గడిచిన నాలుగైదు రోజులుగా ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఉదయం 9 గంటలకే ఎండల వేడి తీవ్రత ఎక్కువగా ఉంటుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడం లేదు. ప్రస్తుతం రబీ కోతలు జరుగుతున్న కూడా పంట పొలాల్లోనూ నిర్మానుష్య వాతావరణమే కనిపిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం దాదాపుగా ఉష్ణోగ్రత 44 డిగ్రీలు దాటినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. వాస్తవానికి ఉష్ణోగ్రత అంతకంటే ఎక్కువగానే ఉంటుందని నిపుణులు అంటున్నారు. ప్రతి వేసవిలో మే మధ్య నెలలో ఈ పరిస్థితి కనిపించేది. ఈసారి మాత్రం ఏప్రిల్ 15 నుండి ఎండల తీవ్రత పెరిగిపోయింది. మధ్యాహ్నం సమయంలోనైతే దాదాపు అన్ని గ్రామాల్లోనూ వీధులన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ప్రజల దాహార్తి తీర్చడానికై చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ మధ్యాహ్న సమయాల్లో అవి కూడా ఖాళీగా కనిపిస్తున్నాయి. మోర్తాడ్ బస్టాండ్ నిర్మానుష్యంగా మారుతుంది. ఆటోల డ్రైవర్లు కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఎండల వేడి మరోవైపు ప్రజల రాకపోకలు ఆగిపోవడంతో గిరాకీలు లేక చెట్ల నీడల్లో విశ్రమిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కూడా ఉదయం వేళలోనే చేపడుతున్నారు. కూలీలు కూడా ఎవరికి వారు సొంతగా నీళ్ల బాటలను తీసుకపోతున్నప్పటికిని ఎండ తీవ్రతకు అవి కూడా వేడెక్కుతున్నాయని వాపుతున్నారు. వాస్తవానికి ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో టెంట్లు వేయడంతో పాటు నీటి సౌకర్యాన్ని కూడా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదివారం కావడంతో మోర్తాడ్ లో వారాంతపు సంత ఉంటుంది. ఈ ప్రాంతంలోని అతి పెద్ద సంతకావడంతో చాలామంది వ్యాపారులు దాదాపుగా ఉదయం 10 గంటలకల్లా చేరుకుంటారు. అయితే ఈ ఆదివారం మాత్రం అలాంటి దృశ్యాలు కనిపించలేదు. కూరగాయలమ్మి రైతులు వ్యాపారులు కూడా మూడు గంటలకల్లా తమ దుకాణాలను ఏర్పాటు చేసుకుంటారు. ఈసారి నాలుగు తర్వాతే మెల్లమెల్లగా వ్యాపారులు రైతులు మార్కెట్కు వస్తున్న దృశ్యాలు కనిపించాయి. మార్కెట్లో వ్యాపారుల రైతుల సౌకర్యార్థమై తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో దాహార్తి సమస్య తప్పలేదు. ఎవరికి వారు సొంత నీటి బాటిల్ లను తెచ్చుకున్నప్పటికీని దాహార్తి తీరే మార్గం కూడా లేదు. ఏప్రిల్ నెలలోనే ఎండల తీవ్రత పరిస్థితి ఇలా ఉంటే ముందు ముందు మరింత వేడి పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. వాతావరణ శాఖ కూడా జూన్ మొదటి వారం వరకు కూడా ఎండల తీవ్రత ఈసారి ఉంటుందని అందువల్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వస్తున్నాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రావద్దని అత్యవసరమైతే తప్ప ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్న తర్వాతే బయటకు రావాలని వైద్య అధికారులు హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో వడదెబ్బ తగిలే అవకాశం ఉందని దానివల్ల ప్రమాదాలు పొంచే అవకాశం లేకపోలేదని వారు అంటున్నారు. బయటకు వచ్చినప్పుడు తలపై తప్పనిసరిగా ఆచ్ఛాదన ఉంచుకోవాలని వదులు బట్టలు వేసుకోవాలని గొడుగులు పట్టుకోవాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు.

ఉపశమనం

ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒకవైపు వడగాలులు వేస్తుండగానే ఆకాశం మేఘావృతం కావడంతో వర్షం కురుస్తుందని అందరు భావించారు. కొద్దిగా వేడి తీవ్రత తగ్గడంతో ప్రజలకు ఉపశమనం లభించినట్లయింది. అయితే వర్షపు చినుకు మాత్రం కురవలేదు. కూలర్లకు గిరాకీ బాగా పెరిగిపోయింది. మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఉండడానికి ప్రజలు సిద్ధమైనప్పటికీని భరించలేని వేడి కారణంగా నానా ఇబ్బందులు ఏర్పడుతూ ఉండడంతో దానిని అధిగమించడానికి ప్రజలు కూలర్లను ఖరీదు చేస్తూ ఇళ్లలో ఏర్పాటు చేయించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం కూడా రోజులకు పెరుగుతున్నట్లుగా స్పష్టమవుతుంది. ఊహించని పరిస్థితుల్లో ఒక్క నిమిషం విద్యుత్ సరఫరా ఆగిపోయిన ఇళ్లలో భరించలేని పరిస్థితి వుంది. గతంలో పల్లెల్లో చాలామంది ప్రజలు ఆరుబయటే నిద్రించేవారు. మారిన కాలంలో రక్షణ పరిస్థితులు లేకపోవడంతో ఆరుబయట నిద్రలు కనిపించడం లేదు. మే వరకు ఈ పరిస్థితులు తప్పవని అందువల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండి ఆరోగ్యాలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా గ్రామపంచాయతీలు కూడా సూచిస్తున్నాయి. ఎక్కడికి అక్కడ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూనే గ్రామాల్లో ఐస్ క్రీములు అమ్మకాన్ని కూడా దాదాపుగా పంచాయతీలు నిషేధిస్తున్నాయి. మొత్తానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి ఏప్రిల్ మధ్య వారంలోని ఎండలు మండిపోతుండడం ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు. వైద్యాధికారులు ప్రభుత్వం సూచిస్తున్నట్లుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యాలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల సర్పంచులు గ్రామాల్లో టముకు కూడా వేయిస్తున్నారు.

# సిరికొండలో అకాల వర్షం- వడగండ్ల వాన రైతుల కన్నీరు



కొన్ని చోట్ల వడగళ్ల వర్షానికి కోతకు వచ్చిన ధాన్యం పాటు కూరగాయ పంటలకు నష్టం వాటిల్లింది అంతేకాకుండా గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులకు కోరుతున్నారు

# ఎండలు మండే

ప్రజల అభిప్రాయపడుతున్నారు. అలాగే ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీల పని వేళలను సవరించి, పని ప్రదేశాల్లో షామియానాలు ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దీంతోపాటు ఉక్కపోత నుండి ఉపశమనం పొందేందుకు గృహాలకు విద్యుత్ కోతలు లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారుల మీద కూడా ఉంది.



ఎండల బారి నుండి ప్రాణాలను రక్షించుకోవ డానికి ప్రతి ఒక్కరూ ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవడంతోపాటు దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్కు గురికాకుండా ఉండవచ్చు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బయటకు వెళ్లకపోవడమే శ్రేయస్కరం. అత్యవసరం అయితేనే బయటికి వెళ్లడం మంచిది.

**- డాక్టర్ గౌతమి. గౌతమి హాస్పిటల్. ఆర్మూర్**

# జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధం



తెలంగాణ రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నీ అనుకూలించినట్లయితే మే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. 10.07.2025 నుంచి 05.02.2026 వరకు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన జాబితాలో నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు జత చేయాలని హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లను ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.వీటి ఆధారంగా ఎంపీటీసీ జడ్పీటీసీల పరిధిలోని గ్రామ పంచాయతీలు పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలను రూపొందించాలని తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జాబితాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ధ్రువీకరణ అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) యూజర్ మాన్యువల్ సూచనల ప్రకారం పోలింగ్ సెంటర్లకు అనుసంధానించాలని పేర్కొంది. ఆ డేటాలో ఏవైనా తేడాలున్నట్లు గమనిస్తే వాటిని ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఎస్ఈసీ సూచించింది. వాటిని ఆమోదించిన తర్వాత ముసాయిదా జాబితాలను గ్రామాల వారీగా విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని తుది జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాత పోలింగ్ సెంటర్లు బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లను చేయనున్నారు.ఎంపీటీసీ జడ్పీటీసీలకు చివరిసారిగా 2019 మే 6, 10, 14వ తేదీల్లో ఎన్నికలు జరగ్గా వెంటనే రిజల్ట్స్ ప్రకటించారు. జూన్‌లో ఎంపీపీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు గత ఏడాది జూన్ నెలతో వారి పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది వాస్తవానికి రెండు దశల్లో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా నామినేషన్ల స్వీకరణ మొదలైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అక్టోబరు 9వ తేదీన హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనుమతితో గ్రామ పంచాయతీలు పురపాలక సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. రిజర్వేషన్ల విధానాన్ని ప్రకటించిన అనంతరం దానికి అనుగుణంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సైతం హైకోర్టు అనుమతితో మే నెలలో నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం.




# బోధన్ లో పిడిఎస్ బియ్యం పట్టివేత..

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 19.**

బోధన్ పట్టణంలో సిసిఎస్ టీం బోధన్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు సివిల్. అధికరణలు రాగి నిర్వహించారు0 రెండు ఆటోలు ఒక లారీ నుంచి మొత్తం 144.2 క్వింటాళ్ల ధాన్యం అక్రమంగా ఉన్నట్లు గుర్తించారు వాటిని స్వాధీనం చేసుకున్నట్లు డి.టీ హనుమతు తెలిపారు కేసు నమోదు తీసుకున్నట్లు టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ తెలిపారు

1



## శాబ్దిపూర్, క్యాసంపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్





**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**


మానవతా దృక్పథంతో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శాబ్ధిపూర్ మరియు క్యాసంపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. శాబ్ధిపూర్ గ్రామంలోని గోసంగి కాలనీలో నివసిస్తున్న నెరిగొండ రఘురాములు ఇటీవల మృతి చెందగా, ఆయన నివాసానికి వెళ్లిన గంప గోవర్ధన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి, ఈ దుఃఖ సమయంలో అందరూ కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. అనంతరం క్యాసంపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన, అక్కడి మాజీ ఎంపీటీసీ తండ్రికి ఇటీవల గుండె శస్త్రచికిత్స జరగడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే తన వంతు సహాయం ఎప్పుడైనా అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో పాత హన్మాండ్లు గూడెం బాలరాజ్, నల్లవెల్లి అశోక్, కుంబాల రవి, సర్పంచ్‌లు రేకులపల్లి పద్మ, అడపా శ్యామ్, ఉపసర్పంచ్ చింతల నర్సిములు, బీఆర్ఎస్ నాయకులు గణేష్ గౌడ్, కొట్టూరి జగదీశ్వర్, రాజయ్య, నాగిరెడ్డి, శివారెడ్డి, ఆనంద్ గౌడ్, సిద్ధిరాములు, శారద, శ్రీనివాస్, లింగం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ వారి వద్దకు చేరుకోవడం గంప గోవర్ధన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఆయన పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాసం పల్లి తండాలో పైపు లైన్ లీకేజీ మరమ్మత్తులు ప్రారంభం

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**



వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండా గ్రామంలో పైపు లైన్ లీకేజీ మరమ్మత్తుల పనులను గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామంలోని రెండు వార్డుల్లో ఈ పనులు చేపట్టడం జరిగింది.

గ్రామంలో ఉన్న పైపు లైన్లలో లీకేజీ సమస్యలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టడం ద్వారా నీటి వృథాను తగ్గిస్తూ, ప్రతి ఇంటికి సమృద్ధిగా తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎండాకాలం నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలం సమస్యకు పరిష్కారం

### నరసన్నపల్లి వడ్డెర కాలనీలో నూతన బోరు ప్రారంభం

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా గ్రామ సర్పంచ్ రాసముల్ల రవి కీలక చర్యలు చేపట్టారు. ఇటీవల పదవి చేపట్టిన అనంతరం కాలనీ ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఆయన, సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నూతన బోరు త్రవ్వింపు పనులను ప్రారంభించి పూర్తి చేయించారు. అనంతరం ఆ బోరుకు నల్లా కనెక్షన్లు కల్పించి ప్రజలకు నీటి సరఫరా ప్రారంభించారు.

ఇప్పటివరకు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ ప్రజలకు ఈ బోరు ద్వారా గణనీయమైన ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి కొరత మరింత ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో ఈ చర్య చాలా ఉపయుక్తంగా మారిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాసముల్ల రవి మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడైనా ప్రాథమిక అవసరాల లోపం ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ పని చేస్తోందని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

కాలనీ ప్రజలు సర్పంచ్ తీసుకున్న ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాసముల్ల రవి, ఉప సర్పంచ్ రాజ శేఖర్ ,వార్డు మెంబరు సందీప్, గ్రామ పాలకవర్గ సభ్యులు, వడ్డెర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## కాంటాలు లేక రైతుల ఆందోళన... సొసైటీకి తాళం వేసి నిరసన




**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో రైతులు సొసైటీ వద్ద ఆందోళనకు దిగారు. సొసైటీ పరిధిలో కోసిన ధాన్యానికి కాంటాలు పెట్టడం లేదని, ఇతర గ్రామాలకు వెళ్లి కాంటాలు పెడుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన రైతులు సొసైటీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సొసైటీ కార్యదర్శి గత వారం రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో పాటు, ఫోన్ చేసినా స్పందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు .వాతావరణ హెచ్చరికలు ఉన్న ఈ సమయంలో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్ 4న కోసిన వడ్లకు ఇప్పటికీ కాంటాలు పెట్టకపోగా, 18వ తేదీన కోసిన వడ్లకు మాత్రం వెంటనే కాంటాలు ఎందుకు పెడుతున్నారని సెక్రెటరీ నిలదీశారు .రైతుల మధ్య వివక్ష చూపకుండా వెంటనే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు.

# పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చుతున్న రేవంత్ రెడ్డి

**రాజంపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర అడ్వైజర్ మహమ్మద్ షబ్బీర్ అలీ గారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం పొందుర్తి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్పర్సన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే రాజంపేట మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అంకం కృష్ణారావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్, పొందుర్తి గ్రామ సర్పంచ్ గరుగుల బాబు, యూత్ ప్రెసిడెంట్ రావా శ్రీకాంత్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆత్మకూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తలమడ్ల గ్రామ అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు గంగారం, వార్డ్ మెంబర్ సురేష్, షెట్కర్ తలమట్ల రామ్ ఆధ్వర్యంలో గృహప్రవేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



## కోతలకు వేళాయె -- వడగళ్ల వాన జోరయే

**సదాశివనగర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలో వడగండ్ల వాన ఆదివారం మధ్యాహ్నం వానతో రాళ్ల వర్షం కురిసింది దీంతో మండల కేంద్రంలో వరి పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోతలు చేపట్టగా, కొద్దిమేర మిగిలిపోయిన పంట వడగండ్ల వానకు పూర్తిగా నేల రాలే అవకాశం ఉందన్నారు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పెద్దాయిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## గడ్డం చంద్రశేఖర్ రెడ్డి: అంబేద్కర్ ఆశయాలు సమాజానికి దిక్సూచి

**రాజంపేట, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యత వంటి విలువలను ఆయన జీవితాంతం ప్రచారం చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటూ, యువత విద్యను ఆయుధంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానాలు సాధించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ సౌందర్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మైలారం లింగం, మల్లయ్య, ఆకుల బాబు, గంగారాం, నరేందర్, సిద్ది రాములు, సాంబశివరాం, సాయిలు, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# పోచారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్ద కొడప్‌గల్: ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**

పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలోని పోచరం గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ శాస్త్రజ్ఞుడు, 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





అనంతరం గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేశారు. నీలి జెండాలతో యువత నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. విద్య, ఐక్యత, స్వాభిమానం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలాజీ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మాస్నయ్య, మొగులయ్య, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు మాస్నయ్య, పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వానకు నేలకొరిగిన చెట్లు ప్రయాణికులకు అంతరాయం



**సదాశివనగర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మర్కల్ తీర్మాన్ పల్లి గ్రామాల ప్రజలకు కురిసిన వడగాల వానకు ప్రయాణికులకు అంతరాయం కలిగింది.

వడగళ్ల వాన ఆదివారం సాయంత్రం కురిసిన వర్షాలకు భారీ ఈదురు గాలులకు రోడ్డు పక్కన నీడని చేసెట్లు భారీ ఈదురు గాలులతో రోడ్డు మీద పడక వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది వర్షంలో వాహనదారులకు రాకపోకలు జరగక పోగా మర్కల్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో రాకపోకలకు అంతరాయం కలగకుండా వాహనదారులకు ఇబ్బంది కలగకుండా గ్రామ సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి. రోడ్డుపై పడి ఉన్న చెట్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా గ్రామ మల్టీ పర్పస్ సిబ్బంది చేత చెట్లను తొలగించారు. చెట్లను తొలగించే సమయంలో మర్కల్ గ్రామ ప్రజలు మల్టీపర్పస్ వర్కర్స్ కు చేదోడు వాదోడుగా ప్రయాణికులకు అంతరాయం కలగకుండా సహకరించారు. చెట్లను తొలగించిన తదనంతరం రాకపోకలు ఎద విధిగా జరిగాయి చెట్లను తొలగించిన సందర్భాన్ని చూసిన వాహనదారులు సిబ్బందికి గ్రామ ప్రజలకు ప్రశంసలు కురిపించారు.



### రోడ్డు ప్రమాద బాధితుడికి సకాలంలో రక్తం అందజేత





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 19. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేందానికి చెందిన సునీల్ గౌడ్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని బచ్చు శ్రీధర్, జయరాజ్ ల సహకారంతో సకాలంలో అందజేయడం జరిగింది అని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కావాలసిన రక్తాన్ని అందజేయడానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నామని,సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు. రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు.

### మహాత్మా బసవేశ్వర ఆశయాలను పాటిద్దాం: సర్పంచులు



**బిచ్కుంద ప్రతినిధి 19 ఏప్రిల్ (ప్రజాజ్యోతి )**

శ్రీ మహాత్మా బసవేశ్వర ఆశయాలను పాటిద్దాం ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లాం మనీ మద్నూర్ మండలంలోని గోజేగావ్ సర్పంచ్ భారత్ రాథోడ్, తడిఇప్పర్గ గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ మున్న, అన్నారు. శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ.. శ్రీ మహాత్మా బసవేశ్వర చూపించిన ఆశయాలను పాటిద్దాం ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లామన్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గండివేట్‌లో మాజీ జెడ్పిటిసి తానాజీ రావు సమక్షంలో గృహప్రవేశం

**గాంధారి, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి )**

గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయ్యాల రవి నూతన గృహప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భారీగా హాజరై సందడి చేశారు. మాజీ జడ్పీటీసీ తానాజీరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . అనంతరం అయ్యాల రవి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌరారం సర్పంచ్ అనీల్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ సాయిరాం, మాజీ సర్పంచ్ ఫారుక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య,శ్రీనివాస్ పటేల్, రోడ్డోళ్ళ గంగాధర్, తుమ్మ అంజయ్య, సురేందర్, ముస్తఫా, గంగారాం, శివరాజు తదితరులు హాజరై గృహ యజమాని కుటుంబాన్ని అభినందించారు. అతిథులకు అయ్యాల రవి ఘన స్వాగతం పలికి విందు ఏర్పాటు చేశారు.



# టిప్పర్ ఇంజన్ నుంచి ఆకస్మాత్తుగా మంటలు

### డ్రైవర్ కు తప్పిన పెను ప్రమాదం

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్19(ప్రజాజ్యోతి):

మట్టిలోడుతో రోడ్డుపై వెళ్తున్న టిప్పర్ నుంచి ఒకేసారి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన నాగిరెడ్డిపేట మండలంలో బంజారా గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు భాగంగా కేపిసి సంస్థకు చెందిన టిప్పర్ మట్టి లోడుతో వెళ్తుండగా బంజారా తండా సమీపంలో టిప్పర్ ఇంజన్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. టిప్పర్ నుంచి పొగలు మంటలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ టిప్పర్ను అక్కడే నిలిపి వేసి కిందికి దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పిందని,స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దింతో అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.తీవ్ర



ఎండల కారణంగా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని,వాహనాల ఇంజన్ వేడెక్కకుండా జాగ్రత్తగా నడపాలని, తరచూ వాహనాలను తనిఖీ చేసుకోవాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు.

## లోలం గ్రామ భూములు కబ్జా పసులోరి గుడి స్థలం రక్షణకై గ్రామస్తులు విజ్ఞప్తి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 19**

ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో భూ వివాదం తీవ్రంగా మారుతుంది. గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 207.208.209 సర్వే నంబర్ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ భూములు గ్రామానికి చెందిన సమూహిక అవసరాలకు ఉపయోగపడేవని అలాగే పసులూరి గుడి స్థలాన్ని సంబంధించిన ఉన్నాయని వారు పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కాందార్ పనిచేస్తూ గ్రామాల్లో ఎక్కడెక్కడ భూములు ఉన్నాయని వాటిపై కన్ను వేస్తూ కబ్జాలు చేయడం సరైనది కాదని గ్రామస్తులు వాపోయారు. కొందరు వ్యక్తులు చేయడం వల్ల గ్రామానికి చెందిన ఆస్తులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వెంటనే వారిపై చర్యలు తీసుకుని ఈ భూమిని కాపాడాలని వారు ఎమ్మార్వో ఆర్డీవో జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయమై అధికార యంత్రాంగం స్పందించి భూ వివాదంపై సమగ్ర విచారణ చేపట్టి. అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దు



చేయాలని పసులోరి గుడి స్థలాన్ని కాపాడాలని వారు కోరారు లోలం గ్రామానికి చెందిన ఆశలు కాపాడితే ఎల్లప్పుడూ మీకు రుణపడి ఉంటామని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ వీడిసి సభ్యులు ప్రతి కులస్తులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

## వ్యవసాయరంగానికి కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలి

### ఏర్గట్ల మండల బి.ఆర్.ఎస్. పార్టీ డిమాండ్

ప్రజాజ్యోతి,ఏర్గట్ల: రైతులకు విద్యుత్ సరఫరాలో ముందస్తు సమాచారం లేకుండా, వేళా పాళా లేని కరెంటు కోతల వలన రైతులు అయోమయానికి ,ఆందోళనకు గురవుతున్నారని పంట చేతి కొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా సరైన విధంగా లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మండల బి. ఆర్.ఎస్ నాయకులు అన్నారు. విద్యుత్ కోతల విషయమై సంబంధిత అధికారులను సంప్రదిస్తే డిపార్ట్మెంట్ పరంగా వచ్చిన ఆదేశాల ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తున్నామని వాట్సప్ గ్రూపులలో తమకు వచ్చిన విధంగా రైతులకు సమాచారం ఇస్తున్నామని తెలిపారని అన్నారు. కానీ రైతులందరికీ వాట్సాప్ గ్రూపులు లేవని కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని ఆందోళనతో ఉన్నారని అన్నారు.తెలంగాణ రాకముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అస్తవ్యస్తంగా ఉన్న , తీవ్ర అంతరాయంగా ఉన్నటువంటి విద్యుత్ వ్యవస్థను తెలంగాణ వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో, చొరవ తీసుకొని విద్యుత్ సంక్షోభాన్ని చక్కదిద్ది 24 గంటలు వ్యవసాయ రంగానికి రైతులకు నాణ్యమైన కరెంటు అందించారని తద్వారా వ్యవసాయంలో కరువు లేకుండా రైతులు సంతోషంగా సాగు చేసుకుని పంటలు పండించి దిగుబడులు సాధించారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టైం లేని తీవ్రమైన అంతరాయం వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉందనీ నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రాజాపూర్ణనందం, మాజీ జెడ్పిటిసి గుల్లేరాజేశ్వర్, ఏర్గట్ల గ్రామ సర్పంచ్ ఉపేందర్, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, జిల్లా రైతు నాయకులు నేరెళ్ల లింగారెడ్డి, శ్రీనివాస్, నరేందర్, నర్సారెడ్డి, కుశ లింబాద్రి , ఇబ్రహీంపట్నం నరేష్ , బట్టాపూర్ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, పోచయ్య, మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష...



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్19(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం జరిగిన ఆదర్శపాఠశాల(మోడల్ స్కూల్) ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.ఆరవ తరగతి నుంచి పదో తరగతిలో ఉన్న ఖాళీలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 294 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా 271 మంది పరీక్షకు హాజరైనట్లు14 మంది గైర్హాజరైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ తెలిపారు.6వ తరగతిలో 199మందికి 185మంది,7వ తరగతిలో 35మందికి 31మంది,8వ తరగతిలో 47కు 43మంది,9వ తరగతిలో 11మందికి 10మంది, 10వ తరగతిలో 02 విద్యార్థులకు 02 విద్యార్థులు ప్రవేశ పరిక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాంప్రసాద్ చెప్పారు.ఉదయం 9గంటల నుండే విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరారు.

## తెలంగాణ జాగృతి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన నాయకులు...



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్19(ప్రజాజ్యోతి):**

తెలంగాణ జాగృతి పార్టీ వాల్ పోస్టర్లను ఆదివారం మండల కేంద్రంలోని మండల జాగృతి అధ్యక్షుడు సుభాన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25న హైదరాబాద్ లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన నూతన పార్టీ జెండాను అధికారికగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆ పార్టీకి సంబంధించిన గోడపత్రులను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యల మీద పోరాడిన వ్యక్తి, రాబోయే రోజుల్లో అతిపెద్ద శక్తి వంతమైన పార్టీగా ఆవిర్భావం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో పలువురు యువనాయకులు తెలంగాణ జాగృతిలో చేరినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు సుభాన్ రెడ్డి జాగృతి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద గ్రామ అధ్యక్షుడు వడ్డేపల్లి బలరాం, జాగృతి నాయకులు బాగారెడ్డి, ఖలీల్, పద్మ, ప్రవీణ్, సిద్దిరాములు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి కేంద్రంలోని శ్రీలక్ష్మి హాస్పిటల్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ సెంటర్ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులకు ఆరోగ్య పరీక్షలు వివిధ రకాల పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్య సిబ్బంది జర్నలిస్టులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

## - బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి





**మోస్రా ( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 19 :**
గ్రామ దేవతల దయ వల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం మోస్రా మోటాడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహా లక్ష్మీ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా బోనాల పండుగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలతో కలిసి బోనమెత్తారు గ్రామంలో మొదటి సారి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్నారు గ్రామాల్లో బోనాల పండుగలు ప్రత్యేకమైనవని, మహిళలు బోనమెత్తుకొని వెళ్లడం వల్ల గ్రామమంతా పాడిపంటలతో సుఖశాంతులతో ఉంటుందన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుత్పె విజయ భాస్కర్ రెడ్డి, మోటాడి రెడ్డి సంఘ అధ్యక్షులు బిల్లా రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్షయ్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ పిట్ల శ్రీ రాములు, ఉమ్మడి వర్ని ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, వీడీసి అధ్యక్షుడు పోతా రెడ్డి, ఉమ్మడి వర్ని ఏఎంసీ డైరెక్టర్ సాయ గౌడ్ గోవూర్ గ్రామ సర్పంచ్ కత్తె రవి, మాజీ పాక్స్ చైర్మన్ సుధాకర్ రెడ్డి నాయకులు హరినారాయణ హన్మంత్ రెడ్డి నర్సా రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హిందువులంతా సనాతన ధర్మాన్ని ఆచరించాలి






**మోస్రా ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 19 :**
ప్రతీ వ్యక్తిలో దేశ భక్తిని పెంపొందించి సంస్కార వంతునిగా తయారు చేయడమే ఆర్ఎస్ఎస్ ముఖ్య ఉద్యేశమని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ ( ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ్ )నర్రా వెంకట శివ కుమార్ అన్నారు హిందూ సమాజాన్ని శక్తి వంతం చేయాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందన్నారుమోస్రా మండల కేంద్రంలో ఆదివారం మోస్రా ఉప మండల హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమం ప్రారంభించారు సాంస్కృతిక కార్యక్రమాలు హనుమాన్ చాలీసా పారాయణం ఆర్య వీర్ దళ్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ ( ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ్ ) నర్రా వెంకట శివ కుమార్ మాట్లాడుతూ ప్రపంచమంతా సుఖంగా ఉండాలని కోరుకునేది కేవలం భారతీయలేనన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ప్రతీ రోజు ఒక గంట సేపు శాఖ చేయాలని సూచించారు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఝాన్సీ లక్ష్మీ బాయి లాగా జీవించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిచ్కుంద సంస్థాన్ మఠ పీఠాధిపతి షట్ స్థల బ్రహ్మ 108 సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మం గురించి హిందువులంతా పాటించాల్సిన ధార్మికతను వివరించారు మహిళలు జిజియా బాయి మాత లాగా ఇంట్లోని పిల్లలకు సనాతన ధర్మం ఆచరించేలా వారిని తయారు చేయాలన్నారు కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ విజయ భాస్కర్ స్థానిక సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్ , గ్రామ పెద్దలు వివిధ గ్రామాల యువకులు మహిళలు పాల్గొన్నారు

# పోటు రంగారావు పై పెట్టిన కేసు ఉపసహరిచుకోవాలి

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల :**
సిపిఐ (యం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా ) రాష్ట్ర కార్యదర్శిపోటు రంగారావుకు దేశ ద్రోహం, ఉపా చట్టం కింద విచారణ కు హాజరుకావాలని ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడం తీవ్రంగా ఖండించున్నాం అని అన్నారు.

మండల కేంద్రంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి సిపిఐ (యం.ఎల్ ) మాస్ లైన్ ( ప్రజాపంథా) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్తా జిల్లా నాయకులు, జి.కిషన్, మాట్లాడుతూ గత యాభై ఏళ్లుగా ప్రజా కోసం అనేక ప్రజా ఉద్యమాలు చేస్తున్న మా పార్టీ కార్యదర్శి పై దేశ ద్రోహం ఉపా చట్టాలు పెట్టడం సరికాదు అని వారు అన్నారు . ఈ బీజేపీ ప్రభుత్వం ప్రజల కోసం ప్రశ్నించిన వారిపై అక్రమంగా వారి చేతిలో ఉన్న ఎన్ ఐ ఏ, ఈడి, సిబిఐ లతో గొంతు నొక్కాలని చూస్తున్నారు అడవి ప్రాంతంలో ఆపరేషన్ కాంఘర్ పేరుతో ప్రజాల కోసం పని చేస్తున్న మావోయిస్టు లను ఎన్కొంటర్ చేస్తున్నారు ప్రజా కోసం మాట్లాడి శాంతియుతంగా ఉద్యమాలు చేస్తే వారిపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేయాలని బీజేపీ ప్రభుత్వం పూనుకుంది గత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఇలాంటి పనులు చేస్తే ఇప్పుడు ఉన్న మోదీ అమిత్షా ఎప్పుడో జైలు పాలయ్యావారు అని వారు గుర్తు చేశారు .మనది ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉంది దాని ఈ బీజేపీ సర్కార్ వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది అని వారు అన్నారు ఇకనైనా ప్రజాస్వామ్యంగా బీజేపీ సర్కార్ పనిచేయని లేని పక్షంలో ప్రజలు వారికి బుద్ధి చెపుతారని వారు అన్నారు మా పార్టీ కార్యదర్శి పై ఎన్ ఐ ఏ నోటీచులను ఉపసహరిచుకోవాలి లేని పక్షం దేశ వ్యాప్తంగా అని వర్గాలని ఒక్కటి చేసి ఉద్యమాన్ని చేస్తాము అని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ మోర్తాడ్ మండల నాయకులు జి.జమున, దశరథ్, డయాల్ సింగ్, గజానంద్, తదితరులు పాల్గోన్నారు.,




# ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష



**సదాశివనగర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఆదివారం జరిగిన ఆదర్శ పాఠశాల ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది 6 వ తరగతి నుండి 10 వ తరగతి ఉన్న ఖాళీలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించరు. పరీక్ష కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా ముగిసిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. అన్నారు.

# కమ్మర్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్యాల సుభాష్ గౌడ్ ఎన్నిక



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 19:**
కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 సంవత్సర కాలానికి గాను ఈ నూతన కమిటీని ఎంపిక చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్యాల సుభాష్ గౌడ్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి గా సింగిరెడ్డి భరత్, కార్యదర్శిగా పెంట కిషన్, కోశాధికారి గా పన్నాల రవి ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సలహాదారులుగా ఈర్గల్ల మహేష్, కౌడ రాము, సిలివేరి భూమేశ్వర్, పసుపుల రమేష్, బైండ్ల సాయిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుభాష్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ఉర్దూ అకాడమీ చైర్మన్



**సిరికొండ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19**
సిరికొండ మండలంలో మైలారం గ్రామానికి చెందిన విష్ణు రెడ్డి గారి చిన్నారుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హదన్, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి చిన్నారులను నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొట్టాల రాము రామడుగు సర్పంచ్ సంతోష్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ఐకేపీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తడిసిన ధాన్యం

## పట్టించుకోని అధికారులు. ఆందోళన చెందుతున్న రైతన్నలు





**రెంజల్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్ల వరి ధాన్యం తడిసి ముద్దాయియ్యాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాల సిబ్బంది చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడంలేదని, ఐకెపి సిబ్బందికి చిన్న సన్న కారు రైతులు తమ బాధను పలుమార్లు విన్నవించిన ఏమి పట్టింపు లేనట్టు ఐకెపి సిబ్బంది ప్రవర్తిస్తూ, రైతులను తమ చుట్టూ పదుల సార్లు తిప్పించుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఒక క్రమ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్టు ధాన్యన్ని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి చిన్న సన్నకారు రైతులను దృష్టిలో పెట్టుకొని ఒక క్రమ పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు కోరుతున్నారు.

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసిన జీజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగ మోహన్

**నిజామాబాద్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 19**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగ మోహన్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.నిజామాబాద్‌లోని సుదర్శన్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆసుపత్రికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ మోహన్, సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిగా వేలాది మందికి సేవలందిస్తున్న జీజీహెచ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాజీ పడకూడదని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహకారం



ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు, వసతులు సమకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బోధన్ పట్టణంలో ట్రాన్స్ జెండర్ల వేధింపులకు చెక్ పెట్టండి..

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 19..**
ఓదా నియోజకవర్గంలోని శుభకార్యాలు నూతన వ్యాపార ప్రారంభోత్సవాల ఎలా ట్రాన్స్ జెండర్లు వేధింపులు రూపాయలు వేలు నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డబ్బులు ఇవ్వకపోతే అసభ్య పదా జాలంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పరువు పోతుందనే భయంతో సామాన్యులు బాధితులుగా మారుతున్నారు పోలీసులు వెంటనే స్పందించి ఈ బలవంతపు వసూళ్లను అరికట్టాలని చర్యలు ప్రజలు కోరుతున్నారు




## కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని శ్రావ్య అత్యుత్తమ ప్రతిభ

**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 19.**
బోధన్ పట్టణంలోని పాండు ఫారంలో గల పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరించింది. 10 సిబిఎస్ఈ బోర్డు రిజల్ట్ 2026. విడుదలైన ఫలితాలలో బోధన్ పట్టణంలోని తట్టికోట్ కాలనీ కి చెందిన దాసరి శ్రావ్య 96.8, రిషిక 94.2,చరిత 93.8శాతం మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యాలయంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావ్య ను, ఉపాధ్యాయులు అభిందించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవీపేట్: మండలంలోని నందిగామ గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పెద్దోళ్ల పోశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారును నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్ విడిసి కమిటీ సభ్యులు మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షురాలు సావిత్రి రైతులు సాయికుమార్ భూషణ్ గంగాధర్ సి ఎ రూపా రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం అందించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవేందర్ సింగ్.**



నవీపేట్ మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో శనివారం కోట గంగాధర్ అనే రైతు తన పంట పొలంలో పనిచేస్తుండగా వడదెబ్బ తగిలి మృతి చెందారు ఆ రైతు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం పది లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగి రాష్ట్రంలో ఇలాంటి ఘటనలో జరుగుతున్న ప్రభుత్వం ఉత్తరువుల ప్రకారం నడుచుకోవడంలో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కోటగంగాధర్ కుటుంబానికి పరిహారం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోని వైద్య సిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి...

**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 19..**
బోధన్ లో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బసవేశ్వర జయంతి పురస్కరించుకొని బోధన్ డివిజన్ సాలూర మండలంలో గల ఆయన విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ శంకర్, సర్పంచ్లు లావణ్య రవి, సతీష్, నాయకులు రమేష్ లు పూల మాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పిఆర్టియు భవన్ లో ఉపాధ్యాయ నాయకులు ఎంబెల్లి శంకరప్ప, అజయ్ అప్ప, విజయ్ అప్ప, సుధీర్ అప్ప, వీరప్ప, బసవరాజ్ అప్ప, సుభాష్ అప్ప, నితిన్ అప్ప, అశోక్ అప్ప, అశోక్ అప్ప, విలాస్ అప్ప, శివ శంకర్ అప్ప, రమేష్ అప్ప లు బసవేశ్వర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

